నేటి దినపత్రిక
సూర్య
18వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
సోమవారం | 13 జనవరి 2025 | పేజీలు 8

## చీకట్లు తొలగి వెలుగులు నిండాలి - వేమిరెడ్డి దంపతులు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** భోగి సందర్భంగా జీవితంలో చీకట్లు తొలగి వెలుగులు నిండా లని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. సోమవారం భోగి పర్వదినం సందర్భంగా జిల్లా ప్రజలకు, టీడీపీ, జన సేన, బీజేపీ నాయకులకు, కార్యకర్తలకు వారు భోగి శుభాకాంక్షలు తెలియజేశారు. కష్టాలన్నీ భోగి మంటల్లో కాలిపోయి కొత్త ఆనందాలు జీవితంలో వెల్లివిరియాలని ఆకాంక్షిం చారు. ఈ భోగి ప్రజలకు అన్ని భాగ్యాలను అందించా లని, రేపటికి ఘనంగా స్వాగతం పలకాలన్నారు. ప్రతి ఒక్కరూ భోగి మంటలు వేసి కొత్త శకానికి స్వాగతం పలకాలని వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సారథ్యంలో ప్రజలకు సుపరిపాలన అందుతుందని చెప్పారు.

# నకిలీ సిగరెట్ల విక్రయ ముఠా పట్టివేత


### రూ.2 కోట్ల విలువ చేసే సిగిరెట్లు స్వాధీనం - విజిలెన్స్ సీఐ నరసింహారావు వెల్లడి



**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** ప్రముఖ బ్రాండ్లకు చెందిన సిగరెట్లకు నకిలీలు తయా రు చేసి విక్రయాలు జరుపుతున్న ముఠా సభ్యుడొకరిని నెల్లూరు జిల్లా విజిలెన్స్ పోలీసులు అదుపు లోకి తీసుకున్నారు. ఆదివారం నగరంలోని రామలింగాపురం సమీపంలో ఉన్న ఒక గోదాంతో పాటు నగర శివార్లలోని ఇనమడు గు సెంటర్ వద్ద ఉన్న ఒక ట్రాన్స్ ఫోర్టు కార్యాలయంలో విజిలెన్స్ సీఐ నరసింహారావు ఆధ్వర్యంలో సోదాలు నిర్వ హించారు. రామలింగాపురం గోదాంలో విక్ర యాలు జరిపేందుకు సిద్ధంగా ఉంచిన ప్రముఖ బ్రాండ్లకు చెందిన రూ.1,73,59,600 విలువ చేసే సిగరెట్ ప్యాకెట్లను, ట్రాన్స్‌ఫోర్ట్ కార్యాల యంలో రూ. 47,52,000 విలువ చేసే నకిలీ సిగరెట్ ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. చెన్నై నగరానికి చెందిన కమల్ తివారి అనే వ్యక్తి గత కొంతకాలంగా ఉత్తరాది రాష్ట్రాల నుండి ఈ నకిలీ బ్రాండ్ సిగరెట్లు ఇక్కడకు తీసుకొచ్చి విక్రయాలు జరుగుతున్నాడని విజి లెన్స్ సిబ్బంది విచారణలో వెల్లడైం ది. ఇక్కడ విక్రయాలు నిర్వహిం చేందుకు జగదీష్ అనే వ్యక్తిని మేనేజర్‌గా ఏర్పాటు చేసుకొని నెల్లూరు జిల్లాతోపాటు పక్క జిల్లాల కు కూడా ఈ నకిలీ సిగరెట్లను సరఫరా చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం జగదీష్‌ను అదుపులోకి తీసుకు న్నామని, కమల్ తివారిని కూడా త్వరలోనే అదుపులోకి తీసుకుని విచారి స్తామని తెలిపారు. ఈ దాడుల్లో విజిలెన్స్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఈ సంక్రాంతి ప్రతి కుటుంబంలో ఆనందం నింపాలి

### ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు : మంత్రి నారాయణ



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** తెలుగువారి పెద్ద పండుగ, ప్రతి కుటుంబంలో సంతోషం నింపే నిండైన పండుగ సంక్రాంతి అని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. రాష్ట్ర ప్రజలందరికీ భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు మంత్రి నారాయణ తెలిపారు. తెలుగువారి వారసత్వానికి, మనుషులంతా కలిసి ఉంటే కలిగే ఆనందాలకు, మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి అని, ఈ పండుగ అందరి కుటుంబాలలో అష్ట ఐశ్వర్యాలు, సుఖసంతోషాలు, సకల సౌభాగ్యాలు కలుగజేసి ఆనందంగా జరుపుకోవాలని మంత్రి ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలకు ఒక అద్భుతమైన రాజధానిగా అమరావతిని తీర్చిదిద్దేందుకు, రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, రాష్ట్ర ప్రభుత్వానికి సంక్రాంతి లక్ష్మి కరుణ కటాక్షాలు పుష్కలంగా ఉండాలని మంత్రి నారాయణ ఆకాంక్షించారు.

## అమ్మవారికి మంగళసూత్రం కానుక





**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** శ్రీ మల్లికార్జునస్వామి కామాక్షితాయి దేవస్థానం, జొన్నవాడ క్షేత్రానికి ఏఎంఆర్ గ్రూప్ అధినేత ఆల్తూరి మహేష్ రెడ్డి, రాధిక దంపతులు ఆదివారం ఉదయం స్వామి, అమ్మవార్ల దర్శనానికి వచ్చి అమ్మవారికి కానుక తెచ్చారు. శ్రీ కామాక్షితాయి అమ్మ వారికి సుమారు 207 గ్రాములు విలువైన సరుడుతో కూడిన బంగారు మంగళసూత్రంను భక్తితో సమర్పించారు. ముందుగా దేవస్థాన కార్యనిర్వ హణాధికారి అర్వభూమి వెంకటశ్రీనివాసులు రెడ్డి వారికి ఆలయ మర్యా దలతో స్వాగతం పలికారు. అనంతరం వారు ఆలయ ప్రదక్షిణం చేసి స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వారి గోత్రనా మములతో మల్లికార్జునస్వామి వారికి సహస్రనామార్చన పూజ, కామాక్షి తాయి అమ్మవారికి ఖడ్గమాల పూజ, లక్ష్మీ గణపతిస్వామి వారికి, సుబ్ర హ్మణ్యేశ్వరస్వామి వారికి అష్టోత్తర శతనామార్చన పూజలు నిర్వహిం చారు. దేవస్థాన కార్యనిర్వహణాధికారి అతిధు లను శేషవస్త్రంతో సత్కరించి, ప్రసాదాలు అందజేశారు. ఆలయ అర్చకులు వేదాశీర్వచనం అందజే శారని దేవస్థాన అధికారులు తెలిపారు.

## ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

### కలెక్టర్ ఆనంద్




**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** సంక్రాంతి పండుగను పురస్కరించుకుని జిల్లా ప్రజలకు కలెక్టర్ ఆనంద్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఏడాది జిల్లాలో పంటలు బాగా పండి రైతులు, ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాక్షించారు. జిల్లా అధికార యంత్రాంగం సమర్థవంతంగా పనిచేసి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి ఫలాలు ప్రజలందరికీ అందించేందుకు కృషి చేయాలని కోరారు. ప్రజా ప్రతినిధులు, అధికార యంత్రాంగం సహాయ సహకారాలతో జిల్లా అభివృద్ధి పథంలో నడవాలని, ఈ సంక్రాంతి ప్రతి ఒక్కరి జీవితాల్లో సంతోషాలు నింపాలని ఆకాంక్షించారు. జిల్లా సర్వతో ముఖాభివృధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలన్నారు.

### సంక్రాంతి శుభాకాంక్షలు : జేసీ కార్తీక్

జిల్లా ప్రజలకు జాయింట్ కలెక్టర్ కార్తీక్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ ఫలాలు అన్ని వర్గాలకు లభించి ప్రజలందరూ సంపూర్ణ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.


## సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన 'ఆనం'



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** సంక్రాంతి సందర్భంగా జిల్లా ప్రజలకు, నెల్లూరు రూరల్ నియోజకవర్గం ప్రజలకు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు వైసీపీ నాయకులు ఆనం విజయకుమార్ శుభాకాంక్షలు తెలియజేశా రు. సంక్రాంతి పండుగను అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా జరుపుకోవాలని కోరుకున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటా భోగభాగ్యాలు కలగాల ని, పాడి పంటలు అభివృద్ధి, ఆయురారోగ్యాల తో అందరూ వర్ధిల్లాలని ఆకాంక్షించా రు. భోగి, సంక్రాంతి, కనుమ పండు గలను కుటుంబ సభ్యులు, బంధుమి త్రులతో కలిసి ఆనందోత్సాహాల మధ్య సంతోషంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

## ఎక్సైజ్ పోలీసుల దాడులు

### ఒకరి అరెస్ట్ - మద్యం సీసాలు స్వాధీనం




**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** నిబంధనలకు విరుద్ధంగా మద్యాన్ని విక్రయించిన, సేవించిన కఠిన చర్యలు తప్పవని ఎక్సైజ్ ఒకటో పోలీస్ స్టేషన్ ఎస్ఐ మురళీకృష్ణ హెచ్చరించారు. డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస రావు ఆదేశాల మేరకు దాడులను విస్తృతం చేయడం జరిగిందన్నారు. ఎక్సైజ్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని సూచించారు. ఈ క్రమంలో నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద అక్రమంగా మద్యం అమ్ముతున్న వల్లపు నవీన్‌ని అరెస్టు చేసి అతని వద్ద నుండి 8 మద్యం సీసాలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఈ దాడుల్లో ఎస్సై శ్రీధర్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఏపీ హరిత హోటల్ ఆకస్మిక తనిఖీ

6లో..



# మృతుల కుటుంబాలకు కంచి ట్రస్ట్ ఆర్థికసాయం





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో ఇటీవల మృతిచెందిన ఐదు కుటుంబాల వారికి 10వేల రూపాయల వంతున 50వేల రూపాయలను శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ కంచి పరమేశ్వరరెడ్డి ఆదివారం అందజేశారు. నిత్యాన్నదాతగా, అనేక సామాజికసేవా కార్యక్రమాల ప్రదాతగా ఉన్న పరమేశ్వరరెడ్డి ఆత్మకూరులోని జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో రెండేళ్ళక్రితం నిత్యాన్నదానాన్ని ప్రారంభించి అందుకుగాను దాదాపు 65లక్షల రూపాయలతో అధునాతన భవనాన్ని కూడా నిర్మించి రోజుకు ఆరేడు వందలమందికి అన్నదానం అన్ని రకాల కూరలతో అత్యంత రుచికరంగా అందిస్తున్నారు. దాంతోపాటు ఆత్మకూరు పట్టణవాసుల ప్రయోజనార్థం ఒక శవయాత్ర రథాన్ని తమ ట్రస్ట్ ద్వారా ఏర్పాటుచేశారు. ఐదు శవశీతలపేటికలను కూడా తమ ట్రస్ట్ ద్వారా సమకూర్చారు. ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో ఎవరు మృతిచెందినా ఆ కుటుంబానికి మట్టిఖర్చులకోసం తమవంతుగా ట్రస్ట్ ద్వారా 10వేల రూపాయల వంతున ఆర్థికసాయమందిస్తున్నారు. టెన్త్‌లో ప్రతిభచూపి అధికమార్కులు సాధించిన విద్యార్థులకు 20వేలు, 15వేలు, 10వేల రూపాయల వంతున ప్రోత్సాహక నగదుపారితోషికాలను అందజేస్తున్నారు. ఉత్తమ ఉపాధ్యాయులను గౌరవిస్తూ వారిని సన్మానిస్తున్నారు. నిత్యం వేలాదిమంది ప్రయాణీకులు వేచి ఉండే ఆత్మకూరులోని మున్సిపల్ బస్టాండు, నెల్లూరుపాళెం కూడలివద్ద త్రాగునీరు లేక అందరూ అలమటిస్తుండగా గమనించిన కంచి పరమేశ్వరరెడ్డి సత్వరమే స్పందించి నిత్యంత వేలాదిమంది ప్రయాణీకులకు శీతలత్రాగునీటిని అందిస్తున్నారు. ఆత్మకూరులో ఇటీవల మృతిచెందిన 12వవార్డుకు చెందిన పేమల రమేష్, 17వ వార్డుకు చెందిన సయ్యద్ ముస్తాఫా, 6వ వార్డుకు చెందిన షేక్ సయ్యద్‌సమీ అహ్మద్, 12వ వార్డుకు చెందిన మొద్దు పెంచలమ్మ, 5వవార్డుకు చెందిన షేక్‌బీబీజాన్‌ల కుటుంబాలను పరమేశ్వరరెడ్డి పరామర్శించి ఆయా కుటుంబాలకు 10వేల రూపాయలవంతున 50వేల రూపాయలను అందజేశారు. ఆయా కుటుంబాలకు తాను అండగా ఉంటానని కూడా ఆయన భరోసా ఇచ్చారు. మృతిచెందిన అనేక పేదకుటుంబాల వారికి కంచి అందజేస్తున్న ఆర్థికసాయం ఎంతో వెసులుబాటుగా ఉంది. ఆయన దయార్థ్ర హదయానికి అందరూ శతకోటి వందనాలు తెలుపుతున్నారు. ఇన్ని రకాలుగా సామాజికసేవలందిస్తున్న కంచి సేవలను సర్వత్రా కొనియాడుతూ ఆయనకు దైవబలం పెరగాలని, ఇంకా ఎన్నోరకాల సేవలు అందించాలని అందరూ ఆకాంక్షిస్తున్నారు. సాయమందుకున్న మృతుల కుటుంబాలవారు పరమేశ్వరరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు మల్లవరపు జయేంద్రప్రసాద్‌రెడ్డి, సోమవరపు యానాదిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి శుభాకాంక్షలు : మాజీ ఎమ్మెల్యే



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు నియోజకవర్గ ప్రజలకు స్థానిక మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలో ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలకు, వైసిపి ప్రజాప్రతినిధులకు, నాయకులకు, కార్యకర్తలకు, అన్ని వర్గాల ప్రజలకు ఆయన భోగి, సంక్రాంతి, కనుమ పండుగల సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. అందరూ సుఖసంతోషాలతో విలసిల్లాలని, సహోదరత్వంతో ఉండాలని, పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

## వివేకానందుని ఆశయాలు యువతకు ఆదర్శం



**వరనికుంటపాడు, మేజర్‌న్యూస్ :** మండలంలోని గువ్వాడిలో ఆదివారం స్వామి వివేకానందుని సయంతిని పురస్కరించుకొని యువజన దినోత్సవాన్ని యువత ఘనంగా నిర్వహించారు. తొలుత వివేకానందుని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. వివేకానందుని సిద్ధాంతాలు, ఆశయాలు యువతకు స్ఫూర్తిదాయకనమని, అందరూ ఆచరించాలని పేర్కొన్నారు. వివేకానందుని బోధనలను అందరూ మననం చేసుకొవాలని కోరారు. యువత సన్మార్గంలో నడవాలంటే వివేకానందుని ఆశయాలను పాటించాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు తోడెందుల సుధాకర్, యువత ప్రభాకర్‌రావు, వంశీ, కేశవ, చెన్నారాయుడు, కిరణ్, లోకేష్, రవీంద్ర, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉల్లాసభరితంగా సాగుతున్న క్రికెట్‌టోర్నమెంట్స్

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం కరటంపాడు మజరా సాతానుపల్లిలో యూత్ ఆధ్వర్యంలో ఎస్‌పిలీగ్ గత దశాబ్దకాలంగా సంక్రాంతి సందర్భంగా అత్యంత ఘనంగా క్రికెట్ టోర్నమెంట్స్ ప్రారంభించగా రెండవరోజైన ఆదివారం అత్యంత ఉల్లాసభరితంగా సాగుతున్నాయి. ఈ పోటీలను శనివారం రాష్ట్ర తెలుగుదేశం కార్యదర్శి దావా పెంచలరావు, సోమశిల ఉత్తరకాలువ వైస్‌చైర్మెన్ పూనుగుంట ధనుంజయ, సీనియర్ న్యాయవాది నందా ఓబులేశు తదితరులు ప్రారంబించారు. దాదాపు 30టీమ్‌ల క్రీడాకారులు పోటీల్లో పాల్గొనేలా నమోదు చేసుకున్నారు. సాతానుపల్లిలో ప్రతిఏటా సంక్రాంతి సందర్భంగా సాతానుపల్లియూత్ ఆధ్వర్యంలో ఎస్‌పిఎల్ క్రికెట్ పోటీలను నిర్వహిస్తూ క్రీడాకారులను ప్రోత్సహిస్తుండడం తెల్సిందే. రెండవ రోజు ర్ణాతెలుగుదేశం కార్యదర్శి దావా పెంచలరావు, సీనియర్ న్యాయవాది నందా ఓబులేశు, ఏపియుడబ్ల్యుజె జిల్లా ఉపాధ్యక్షుడు, శ్రీరామానాట్యమండలి అధ్యక్షుడు సోమా వెంకటసుబ్బయ్యలు అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. రెండవరోజు బ్యాటింగ్‌చేసి టోర్నమెంట్స్‌ను ప్రారంభించిన సోమశిల ఉత్తరకాలువ వైస్‌చైర్మెన్ పూనుగుంట ధనుంజయ మాట్లాడుతూ ప్రతిఏటా సంక్రాంతి సందర్భంగా తాము క్రికెట్‌టోర్నమెంట్స్‌ను నిర్వహిస్తున్నామన్నారు. యువతను ప్రోత్సహించాలని, క్రీడలపట్ల ఆసక్తి పెంపొందించాలని, సంక్రాంతి సందర్భంగా యువత చెడువ్యసనాల జోలికెళ్ళకుండేలా ఈపోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఈదపా 30టీమ్‌లు పోటీల్లో పాల్గొంటున్నాయని, విన్నర్స్‌కు తెలుగుదేశం రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి గూటూరు మురళీకన్నబాబు సమకూర్చనున్న 50వేల రూపాయల నగదుబహుమతిని అందజేస్థామని, రన్నర్స్‌కు తాను, దావా పెంచలరావు సమకూర్చనున్న 25వేల రూపాయలను బహుమతిగా అందజేస్తామని ధనుంజయ పేర్కొన్నారు. తమ గ్రామ యూత్ ఈపోటీలను అత్యంత ప్రతిష్టాత్మకంగా, కోలాహలంగా నిర్వహిస్తున్నారని, గ్రామస్థులందరి సహకారంతో విజయవంతంగా ఈ పోటీలను నిర్వహిస్తున్నామని, భవిష్యత్తులో కూడా నిరంతరాయంగా కొనసాగిస్తామని ఆయన పేర్కొన్నారు. సీనియర్ న్యాయవాది నందా ఓబులేశు మాట్లాడుతూ.. సాతానుపల్లిలో యూత్ గత పదేళ్ళుగా క్రికెట్‌టోర్నమెంట్స్ నిర్వహించడం అత్యంత అభినందనీయం, ఆదర్శమన్నారు. పోటీల్లో పాల్గొన్న టీమ్‌లకు మెమొంటోలు అందజేశారు. ఈకార్యక్రమానికి అతిథులుగా మాల్దీవులులో చీఫ్‌అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్‌గా రిటైర్ అయిన జ్యోతి గిరిబాబు, కరటంపాడు సర్పంచ్ పూనుగుంట రేవతి, మైలు దొరస్వామి, దావా రవి, పూనుగుంట జగదీష్, జ్యోతి పెంచలరావు, జ్యోతి విజయచంద్రలు పాల్గొనగా టోర్నమెంట్స్ నిర్వాహకులు, సాతానుపల్లి యూత్ పూనుగుంట సునీల్, దివానపు నరశింహరావు, నలతోటి కిరణ్, పేరం ప్రవీణ్, పాశం హరి, పూనుగుంట నరేష్, క్రీడాకారులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న అతిథులు


క్రికెట్‌టోర్నమెంట్స్‌ను ప్రారంభిస్తూ బ్యాటింగ్ చేస్తున్న పూనుగుంట


కార్యక్రమంలో మెమొంటోలు అందజేస్తున్న అతిథులు

# ప్రజలందరు సైబర్ నేరాలపట్ల అవగాహన కలిగి ఉండాలి

- అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే కఠిన చర్యలు
- జలదంకి ఎస్ఐ సయ్యద్ లతీఫున్నిసా




**జలదంకి, మేజర్‌న్యూస్ :** ప్రజలందరు సైబర్ నేరాల పట్ల అవగాహనా కలిగిఉండాలని సంక్రాంతి సందర్భంగా జలదంకి మండలంలో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని జలదంకి ఎస్ఐ సయ్యద్ లతీఫున్నిసా తెలిపారు. సైబర్ నేరగాళ్లు సోషల్ మీడియా ద్వారా మిమ్మలను మోసపూరితమైన మాటలతో లేదా మెసేజ్‌లతో ఆశలు కల్పించి మోసం చేస్తారు. కావున అటువంటి సైబర్ నేరగాళ్ల మోసపూరితమైన మాటలు నమ్మి మీకు పరిచయం లేని వ్యక్తులకు మీ మీ ఫోన్‌కి వచ్చిన ఓటిపిలను చెప్పడం గానే లేదా వారి ఫోన్ పే లేదా బ్యాంక్ అకౌంట్లకు అమౌంట్‌ను వేయడం గాని చేయరాదన్నారు. ఎవరైనా కోడిపందాలు, పేకాట, మద్యం సేవించడం నిర్వహించి నట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిబంధనలను, అతిక్రమించి కోడిపందాలు నిర్వహించినట్లయితే వారిపై డిస్ట్రిక్ట్ సొసైటీ ఫర్ ప్రివెన్షన్ ఆఫ్ క్రూయెల్టీ టు యానిమల్స్ అనే యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామన్నారు. కోడిపందాలు నిర్వహించడం, జూదం ఆడటం లాంటివి చేస్తే.. స్థానిక పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

# స్నేహ యూత్ వడ్డీ పాలెంలో అన్నదానం



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో స్థానిక వడ్డీపాలెం పెద్ద పావని బస్టాండు వద్ద స్నేహ యూత్ వారి ఆధ్వర్యంలో సంక్రాంతి ఉత్సవాల సందర్భంగా కలుగోళ్ళ శాంభవి మాత అనుగ్రహంతో ప్రతి సంవత్సరం సంక్రాంతి సందర్భంగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. గత 33సంవత్సరాల నుంచి ఈ కార్యక్రమాలను అనాదిగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం ఆదివారం సోమశిల ప్రాజెక్టు మాజీ చైర్మన్ కండ్లగుంట మధుబాబు నాయుడు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ.. ప్రతి ఏడాది స్నేహ యూత్ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ.. ఆ కలుగోలంబ శాంభవి మాత అనుగ్రహం కావలి పట్టణ, నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ ఉండాలని కోరారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, దాతలు పాల్గొన్నారు.

# కామాక్షితాయి సన్నిధికి న్యాయమూర్తి ఎల్.తేజోవతి



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి దేవస్థానం, జొన్నవాడ క్షేత్రం నెల్లూరు జిల్లా మూడవ అదనపు న్యాయ మూర్తి ఎల్.తేజోవతి దంపతులు ఆదివారం అమ్మవారి పులకాపు (వస్త్రాలంకరణ సేవ) సేవలో పాల్గొని శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థాన కార్యనిర్వహణాధికారి శ్రీ అర్వభూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి ఆలయ మర్యాదలతో వారికి స్వాగతం పలికారు. అనంతరం వారు ఆలయ ప్రదక్షిణం చేసి స్వామి అమ్మవార్లను దర్శించుకు న్నారు. ఆలయ అర్చకులు అతిధిలు గోత్రనా మాలతో శ్రీ మల్లికార్జున స్వామి వారికి సహస్ర నామార్చన పూజ, శ్రీ కామాక్షితాయి అమ్మవారికి ఖడ్గమాల పూజ శ్రీ లక్ష్మీ గణపతి స్వామి వారికి, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి అష్టోత్తరశత నామార్చన పూజలు నిర్వహించారు. దేవస్థాన కార్యనిర్వహణాధికారి వారిని శేషవస్త్రంతో సత్కరించి, ప్రసాదాలు అందచేసి అనంతరం ఆలయ అర్చకులు వేదాశీర్వచనం అందజేశారని దేవస్థాన అధికారులు తెలిపారు.

# స్వామి వివేకానంద జయంతి వేడుకలు



**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** వివేకానంద జయంతి సందర్భంగా గువ్వాడిగ్రామంలో ఆదివారం ఉపాధ్యాయుడు తోడేందుల సుధాకర్ ఆధ్వర్యంలో చిన్నారులు స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం తోడేందుల సుధాకర్ మాట్లాడుతూ.. భారతదేశ ఔన్నత్యాన్ని, హైందవ విధానాన్ని చాటిచెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద అని తెలిపారు.యువతపై పూర్తి విశ్వాసం కలిగి ఉన్న మహనీయుడు యువత తమ కృషి అంకితభావం ఆధ్యాత్మికత బలం ద్వారా భారత దేశ విధిని మార్చగలరని స్వామి వివేకానంద ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసుకొని ముందుకు నడవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువత యాదగిరి ప్రభాకర్ రావు, వంశీ, కేశవ, చెన్నారాయుడు, కిరణ్, లోకేష్, రవీంద్ర, సతీష్, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలను ప్రారంభించిన కావలి ఎమ్మెల్యే కావ్య



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో క్రీడలను ఆదివారం కావలి ఎమ్మెల్యే ప్రారంభించారు. మొదటిగా వైకుంటపురంలో యూత్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డికి ఘన స్వాగతం పలికీ ఘనంగా సత్కరించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. సరదాగా కాసేపు క్రికెట్ ఆడి క్రీడాకారులను ఉత్తేజపరిచారు. అలాగే కావలి పట్టణం గుర్రం పెట్రోల్ బంకు వెనుక కేకేఆర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. క్రీడల్లో గెలుపు ఓటమి సహజమని గెలిస్తే పొంగి పోకూడదని, ఓడిపోతే మరల తిరిగి గెలవాలి అనే పట్టుదల సామర్థ్యం కలిగి అదే పట్టుదలతో ముందుకు సాగిపోవాలని, క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# సంక్రాంతి శుభాకాంక్షలు : జడ్పీటీసీ



**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** ఈ సంక్రాంతి ప్రజలందరి జీవితాలలో కొత్త వెలుగులు, ఆనందం నింపాలని జడ్పీటీసీ రావెళ్ల నాగేంద్ర కోరుకున్నారు. ముందుగా వరికుంటపాడు మండల ప్రజలందరికీ, రైతు సోదరులకు, ప్రజా ప్రతినిధులకు, ఉమ్మడి కూటమి పార్టీ శ్రేణులకు, అధికారులకు జడ్పీటీసీ రావెళ్ళ నాగేంద్ర భోగి, మకర సంక్రాంతి, కనుము శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ రావెళ్ల నాగేంద్ర మాట్లాడుతూ.. పాత నిర్బంధపు చీకట్లను రూపుమాపే కొత్త కాంతులు ఇంటింటా వెల్లివిరియాలని ఆశాభావం వ్యక్తం చేశారు. సూర్యుని కొత్త ప్రయాణం కొత్త మార్పుకు నాంది పలకాలని, రాష్ట్రమంతటా సంక్షేమంతో పాటు అభివృద్ధి వెలుగులు విరజిమ్మాలన్నారు. భోగ భాగ్యాలను అందించే భోగి.. కొత్త కాంతులు తెచ్చే సంక్రాంతి.. కనుమ పండుగలు.. ప్రజలు సిరి సంపదలతో, భోగ భాగ్యాలతో తులతూగాలని ఆనందంగా జరుపుకోవాలని మనసారా ఆకాంక్షించారు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని గండిపాళెం గురుకుల పాఠశాలలో 2002 సంవత్సరంలో 10వ తరగతి చదివిన విద్యార్థుల రజతోత్సవ వేడుకల్లో భాగంగా ఆదివారం నెల్లూరులోని జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సమ్మేళనంలో గండిపాళెం గురుకుల పాఠశాలలో చదివిన 150 వ ంది విద్యార్థులు పాల్గొన్నారు. వారంతా ఎంతో ఉత్సాహంగా గడిపి పాత జ్ఞాపకాలను నెమరవేసుకొన్నారు. ఈ సం దర్భంగా ఏపీఆర్ పాఠశాల లేపాక్షి, అనంతపురం పూర్వ విద్యార్థుల ప్రతినిధిగా నటరాజ్ హాజరయ్యారు. అందులో భాగంగా గురువులను సన్మానించి జ్ఞాపికలు అందజేయడంతో పూర్వ విద్యార్థులందరికీ డైరీలను అందజేశారు. అనంతరం స్వామివివేకానంద జయంతి వేడుకలను నిర్వహించారు. గండిపాళెం గురుకుల పాఠశాల అభివృద్ధికి తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని పూర్వ విద్యార్థులు తెలిపారు.

# పకడ్బందీగా నిర్వహించిన ఎన్‌సీసీ పరీక్షలు



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో వెంగళ రావు నగర్ శ్రీ పొట్టి శ్రీరాములు పురపాలక ఉన్నత పాఠశాల నందు 10ఆంధ్ర నావెల్ యూనిటీ సంబంధించి 2023- 2025కి వార్షిక పరీక్షలు 10 ఆంధ్ర నావెల్ యూనిట్ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కమాండర్ బాలాజీ గణేష్ గోవిందం దవే ఆదేశాల ప్రకారం ఎన్‌సీసీ పరీక్షలను నిర్వహించారు. కావలి పురపాలక ఉన్నత పాఠశాల అల్లూరు ఆర్కే జేసీ ఇసుకపల్లి, జడ్పీహెచ్ఎస్ పొట్టూరు, ఆదర్శ పాఠశాల నుండి మొత్తం 180 మంది విద్యార్థులు హాజరయ్యారు ఈ పరీక్షల్లో డ్రిల్, రాత పరీక్షలు నిర్వహించారు. రెండు సంవత్సరాలు నేర్చుకున్న విషయాల్లో ఎంత మేరకు విద్యార్థులు నైపుణ్యత కలిగి ఉన్నారో పరీక్షించారు. డ్రిల్ ప్రాక్టికల్‌ను పీఐ సిబ్బంది శివప్రసాద్, రంజన్, పర్యవేక్షించి నిర్వహించారు. రాత పరీక్షలను ఏఎన్ఓలు విద్యాసాగర్, మస్తాన్, కొండారెడ్డి, కేర్ టేకర్స్ కిరణ్, మల్లికార్జున నిర్వహించారు. ఈ పరీక్షలకు పరిశీలకులుగా 10 ఆంధ్ర నావెల్ యూనిట్సోపెండెంట్ జిఎస్.ముకుంద వ్యవహరించారు. పరీక్షల ప్రారంభ సమయంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, క్యాండిడేట్స్‌కి పరీక్షలు ఎలా రాయాలో క్షుణ్ణంగా వివరించారు. అనంతరం ఉద్దేశించి థర్డ్ ఆఫీసర్ తిప్పారెడ్డి కొండారెడ్డి మాట్లాడుతూ.. ఎన్‌సీసీ ద్వారా క్రమశిక్షణను అలవాటు చేసుకుని భవిష్యత్తులో ఏ రంగంలో ఉన్న విజయం సాధించాలని తెలిపారు. అనంతరం విచ్చేసిన విద్యార్థులకు భోజన వసతి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీసీ సిబ్బంది సాయి, పాఠశాల బోధ నేత్ర సిబ్బంది వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానందకు ఘన నివాళి : బీజేపీ జిల్లా అధ్యక్షులు



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** స్వామి వివేకానంద విగ్రహానికి బీజేపీ జిల్లా అధ్యక్షులు వంశీధర్ రెడ్డిపూలమాలలు వేసి నివాళులర్పించారు. నెల్లూరు నగరంలోని, ములుముడి బస్టాండ్ వద్ద ఉన్న స్వామి వివేకానంద విగ్రహానికి బీజేపీ జిల్లా అధ్యక్షులు సిపారెడ్డి వంశీధర్ రెడ్డి పూలమాలలతో నివాళులర్పించి, కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వంశీధర్ రెడ్డి మాట్లాడుతూ.. యువతకు రోల్ మోడల్, స్ఫూర్తికి మూలమైన స్వామి వివేకానంద అని, యువతను దేశ భవిష్యత్తుగా చూశారనీ, శారీరక, మానసిక, ఆధ్యాత్మిక శక్తిని పెంపొందించుకోవాలని కోరారు. జాతీయ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు సన్నపురెడ్డి సురేశ్‌రెడ్డి మాట్లాడుతూ.. భారతీయ సంస్కృతిని, ఖ్యాతిని, విశిష్టతను అంతర్జాతీయ వేదికపై ప్రపంచానికి చాటిన ఆధ్యాత్మికవేత్త అని, గురువు పేరుతో మఠాలు, విద్యాలయాలు స్థాపించి ఎందరినో సమాజసేవకు అంకితంచేసిన తత్వవేత్తబీ తన ప్రసంగాలు, బోధనలతో యువతకు ప్రేరణగా నిలిచిన స్ఫూర్తిప్రదాత అన్నారు. రాష్ట్ర సెల్ ఇన్‌చార్జ్ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ.. సుస్థిర భవిష్యత్తు కోసం బాధ్యత, దృఢచిత్తంతో దేశాన్ని నిర్మించడానికి యువత పునరంకితమవ్వాలని కోరారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి యశ్వంత్ సింగ్ కోటమిట్ట సెంటర్ నుండి ములుముడి బస్టాండ్ వరకు సుమారు 100 మంది యువతతో ర్యాలీగా వచ్చి వివేకానంద విగ్రహానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం విజయకుమార్, జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్ కుమార్, ఓబీసీ జోనల్ ఇన్‌చార్జ్ ముక్కు రాధాకృష్ణ గౌడ్, రంగరాజన్, జగన్, మదన్ సాయి రెడ్డి, ప్రసాద్, అవినాష్, కిరణ్, సుబ్బారావు, మెంటా రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లోనే కాదు జీవితంలోనూ..

# పోటీ తత్వం ఉండాలి

### బర్మా దేశ దౌత్య వేత్త బుడిగా



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** క్రీడలు శారీరక మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయి. ఆటల్లో పోటీ తత్వం, జట్టు భావన, నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని భారతదేశ మయన్మార్ రాయబారి, ఆదేశ అంబాసిడర్ బుడిగా శ్రీనివాసులరెడ్డి అన్నారు. అనంతసాగరం మండలం పడమటి కంభంపాడు గ్రామంలో హెల్పింగ్ హార్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ జీఎస్ఆర్ క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ప్రారంభమైంది. ముఖ్య అతిథులుగా శ్రీనివాసులరెడ్డి, బీఎస్ఎన్ఎల్ రీజనల్ మేనేజర్ ఏటూరు ప్రసాదు, రిటైర్డ్ ఎంఈఓ బాలకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. హెల్పింగ్ హార్ట్స్ వ్యవస్థాపకులు రొండ్ల వెంకట రమణారెడ్డి, సంస్థ సభ్యులు వారికి ఘన స్వాగతం పలికారు. టోర్నమెంటును ప్రారంభించిన ప్రముఖులు మాట్లాడారు. దౌత్య వేత్త శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. సంక్రాంతిని పురస్కరించుకొని పల్లెల్లో పలు క్రీడలు, ఆటలు ఆహ్లాదాన్ని ఇస్తాయని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పలు సేవ సామాజిక కార్యక్రమాల ద్వారా సహకార భావనను, చేయూతను, మానవత్వాన్ని చాటుకుంటున్న హెల్పింగ్ హార్ట్స్ అసోసియేషన్‌ను వారు అభినందించారు. క్రీడా స్ఫూర్తితో జట్టు మెలగాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో సమస్త కార్యదర్శి కత్తి పెంచలయ్య, ట్రెజరర్ రొండ. శ్రీనివాసరెడ్డి, ఆర్గనైజర్లు బొమ్మిశ్శ. మురళి, వై.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ మండల కన్వీనర్‌గా బాధ్యతలు స్వీకరణ



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి అధిష్టానం ఆదేశాల మేరకు సైదాపురం మండలంలో నిస్వార్ధంగా పార్టీని బలోపేతం చేసే నాయకుడిగా నాడు వైసీపీ మండల కన్వీనర్‌గా పనిచేస్తున్నటువంటి మన్నారపు రవికుమార్ యాదవ్‌ను నేడు వైసీపీని గ్రామస్థాయి నుండి బలోపేతం చేయగల సమర్థుడని అధిష్టానం నిర్ణయించి, రెండోసారి కూడా సైదాపురం మండల కన్వీనర్‌గా ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా మన్నారపు రవికుమార్ యాదవ్‌కు మండలంలోని పలురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు.

## వైసీపీ మండల అధ్యక్షులుగా శేషగిరి



**నెల్లూరు సిటీ / కొడవలూరు, మేజర్‌న్యూస్ :** కొడవలూరు మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా శేషగిరి ఎన్నుకున్నారు. తన ఎన్నికకు సహకరించిన మాజీ డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా అధికార ప్రతినిధి వీరి చలపతి రావుని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. మండలంలోని పార్టీ కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తూ ముందుకు అడుగులువేస్తామని, తనకు ఈ అవకాశం కల్పించినందుకు కోవూరు మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డికి, మాజీ డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా అధికార ప్రతినిధి వీరి చలపతి రావులకు ధన్యవాదాలు తెలిపారు.

## నేడు శ్రీ గోదాదేవి సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణం



**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన వరికుంటపాడులో వెలసి ఉన్నటువంటి శ్రీ పద్మావతి శ్రీ గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో సోమవారం ఉదయం తొమ్మిది గంటల 30 నిమిషాలకు శ్రీ గోదాదేవి శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం నిర్వహించడం జరుగుతుందని ఆలయ ధర్మకర్త పెండ్యాల సూర్యనారాయణ అమ్మాజీ దంపతులు తెలిపారు. ఈ కళ్యాణ మహోత్సవంలో పాల్గొనదలచినటువంటి దంపతులందరూ 9 గంటలకల్లా ఆలయం వద్దకు రావాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ఆలయానికి వచ్చినటువంటి భక్తులందరికీ అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆలయ ధర్మకర్త సూర్యనారాయణ తెలిపారు. కనుక భక్తులందరూ విరివిగా తరలివచ్చి స్వామి వారి కృప కటాక్షాలను పొందాలని పిలుపునిచ్చారు.

## స్వామి వివేకానందకు ఘన నివాళి

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** స్వామి వివేకానందకు బీజేపీ నమామిగంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత దేశంలో సనాతన ధర్మ పరిరక్షణ కోసం స్వామి వివేకానంద ఆశయాలను ప్రతి ఒక్కరూ అనుసరించాల్సిన సమయం ఇది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆడిటర్ నీళ్ల శెట్టి లక్ష్మణరావు, శ్రీ రంగనాథ భక్తి మండలి సభ్యులు మెంటా రామ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.



# ఏపీ హరిత హోటల్ ఆకస్మిక తనిఖీ





## పలు సూచనలు జారీ చేసిన ఏపీటీడీసీ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ

## 15 రోజుల్లోగా సమగ్ర నివేదిక సమర్పించాలి

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** 2025 జనవరి 12వ తేదీన, ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ నెల్లూరులోని ఏపీ హరిత హోటల్‌కు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ క్రమంలో హోటల్ నిర్వహణ, పని తీరు తదితర వివిధ అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. తొలుత హోటల్‌కి సంబంధించిన పూర్తి రికార్డులను పరిశీలించారు. ప్రత్యేకించి గత ఆరు నెలల రూమ్ ఆక్యుపెన్సీ గణాంకాలను లోతుగా అధ్యయనం చేశారు. అనంతరం, ప్రస్తుతం జరుగుతున్న హోటల్ ఆధునికీకరణ పనుల పురోగతిని సమీక్షించి, సంబంధిత అధికారుల నుండి వివరణాత్మక నివేదికను ఇమ్మని ఆదేశించారు.. హోటల్ పరిసరాల పరిశుభ్రతపై కూడా ప్రత్యేక దృష్టి సారించారు. తనిఖీ సందర్భంగా చైర్మన్ పలు లోపాలను గుర్తించారు. ముఖ్యంగా హోటల్ రూమ్ ఆక్యుపెన్సీ రేటు 40 శాతం కంటే తక్కువగా ఉండటం ఆందోళన కలిగించే అంశంగా పేర్కొన్నారు. అదేవిధంగా రినోవేషన్ పనులు నిర్దేశిత వేగంతో జరగకపోవడం, సిబ్బంది నిర్లక్ష్యం, హోటల్ నిర్వాహణలో గణనీయమైన లోపాలు ఉన్నట్లు గుర్తించారు. ఈ పరిస్థితిని సవరించేందుకు చైర్మన్ బాలాజీ కొన్ని తక్షణ చర్యలను ఆదేశించారు. వాటిలో ప్రధానంగా రాబోయే 15 రోజుల్లోగా సమగ్ర నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. రూమ్ ఆక్యుపెన్సీని మెరుగుపరచడానికి ప్రత్యేక వ్యూహాత్మక ప్రణాళికను రూపొందించాలని సూచించారు. రీనోవేషన్ పనులను వేగవంతం చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అదనంగా, సిబ్బంది పనితీరును మెరుగు పరచవలసిన ఆవశ్యకతను చెప్పారు. అనంతరం హోటల్ సేవల నాణ్యతను పెంపొందించి, పర్యాటకులకు మెరుగైన సౌకర్యాలను అందించేందుకు సమగ్ర చర్యలు తీసుకోవాలని చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ అధికారులను ఆదేశించారు. ఈ సందర్శన ద్వారా హోటల్ నిర్వహణలో మెరుగుదలకు అవసరమైన మార్గదర్శకత్వాన్ని అందించారు.

# ఆర్యవైశ్య కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ

## ముఖ్యఅతిథిగా హాజరైన ఆర్యవైశ్య రాష్ట్ర సంఘ నేత ముక్కాల ద్వారకానాథ్



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని స్థానిక పాండురంగ అన్నదాన సమాజం సమీపంలో ముక్కాల ద్వారకానాథ్ మిత్ర మండలి ఆధ్వర్యంలో ఆర్యవైశ్య ప్రముఖుల దాతల సహకారంతో పేదఆర్యవైశ్య కుటుంబాలకు సంక్రాంతి సందర్భంగా శనివారం నిత్యవసర వస్తువులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్యవైశ్య సంఘ రాష్ట్ర నేత నుడా మాజీ చైర్మన్ ముక్కాల ద్వారకానాథ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద ఆర్యవైశ్య కుటుంబాలను ఆదుకునేందుకు సంక్రాంతిను పురస్కరించుకొని ప్రతి ఏడాది నిత్యవసర వస్తువులను అందజేయడం ఆనవాయితీగా వస్తుందన్నారు. కార్యక్రమానికి సహకరించిన దాతలు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఆర్యవైశ్యులు ఐక్యంగా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ నేతలు బైసాని జ్యోతి ప్రసాద్, శ్రీరామ్ సురేష్, ఒమ్మిన మురళీకృష్ణ, పేర్ల సీతారామారావు, కోట సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి శుభాకాంక్షలు : మంత్రి ఆనం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు నియోజకవర్గ ప్రజలకు రాష్ట్రదేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలో అందరు అధికారులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, తెలుగుదేశం ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అన్నివర్గాల ప్రజలకు ఆయన సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ప్రాచీన సంస్కృతీ, సాంప్రదాయాలకు నిదర్శనమైన భోగి, సంక్రాంతి, కనుమ పండలను అందరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని, అందరూ సుఖసంతోషాలతో విలసిల్లాలని ఆయన కోరారు. కూటమి ప్రభుత్వం అందరి సంక్షేమం లక్ష్యంగా, అన్నిప్రాంతాల అభివృద్ధి ఆశయంగా కృషిచేస్తుందని రామనారాయణరెడ్డి పేర్కొన్నారు.

### కోడిపందాలు, పేకాట

## నిర్వహిస్తే కఠిన చర్యలు

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** సంక్రాంతి పండగను పురస్క రించుకొని గ్రామాలలో, ఇతర ప్రాంతాల్లో కోడి పందాలు, పేకాట, జల్లికట్టు వంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిం చడం పూర్తిగా నిషేధమని ఎస్సై వెంకటసుబ్బయ్య ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లా డుతూ సంక్రాంతి పండగ సాంప్రదాయాలకు ఒక ప్రతీక అన్నారు. దాన్ని కుటుంబ సభ్యులతో ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని సూచించారు.మన సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా పండుగ జరుపుకోవాలన్నారు. ప్రధానంగా యువత అసాంఘిక కార్య కలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఎక్కడైనా కోడి పందేలు నిర్వహించినా, పందేల నిర్వహణకు స్థలాలు ఇచ్చి ప్రోత్సహించినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెదురుకుప్పం ఎస్సై నంబర్ 9440900691 కు సమాచారం అందించాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.

## చెరువులో చేపపిల్లలను వదిలిన నాయకులు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు చెరువులో ఆదివారం సాగునీటి సంఘం చైర్మన్ మాదాల మస్తాన్‌నాయుడు ఆధ్వర్యంలో చేపపిల్లలను వదిలారు. సలపుష్పాలసంపద పెంచాలని, తద్వారా రాబడి లభించాలని, ఆనిధులతో చెరువు అభివృద్ధికి వినియోగించాలన్న లక్ష్యంగా చెరువులో చేపపిల్లలను వదిలారు. ప్రతిఏటా ఈవిధంగా చేపపిల్లలను వదులుతుండడం ఆనవాయితీ సాగుతుంది. ఈకార్యక్రమంలో మాదాల మస్తాన్‌నాయుడుతోపాటు పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, జిల్లా తెలుగుయువత మాజీ ఉపాధ్యక్షుడు పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, కౌన్సిలర్ గంధళ్ళ వేణు, టిడిపి నాయకులు గొట్టిగుండాల బుజ్జిరెడ్డి, చంద్రపాటి మంగమ్మ కొండ్రెడ్డి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పూర్వవిద్యార్థుల ఆత్మీయసమ్మేళనం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులోని ప్రియదర్శిని హైస్కూల్‌లో 198-99 విద్యాసంవత్సరంలో అభ్యశించిన పూర్వవిద్యార్థులు ఆదివారం ఆత్మీయసమ్మేళనం కార్యక్రమాన్ని జరుపుకున్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. గత జ్ఞాపకాలను వారు గుర్తుచేసుకొని అనుభూతి పొందారు. 27సంవత్సరాల అనంతరం ఆత్మీయసమ్మేళనం ద్వారా అందరం కలుసుకోవడం అత్యంత ఆనందదాయకమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గోగుల బాలఅంకిరెడ్డి, చంద్రమోహన్‌రెడ్డి, రాజేష్, ఉమామహేశ్వర్, కోటి, జైపాల్‌రెడ్డి, కృష్ణ, పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## బాధితకుటుంబానికి కంచి ఆర్థికసాయం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం అప్పారావుపాళెంకు చెందిన ఉదయగిరి జస్వంత్ అనే విద్యార్థి ఇటీవల రోడ్డుప్రమాదంలో మృతిచెందగా ఆ కుటుంబానికి ఆదివారం ఆత్మకూరుకు చెందిన నిత్యాన్నదాత, సామాజికసేవాతత్పరుడు కంచి పరమేశ్వరరెడ్డి తమ శ్రీ సాంబశివ చారిటబుల్‌ట్రస్ట్ ద్వారా 15వేల రూపాయల ఆర్థికసాయమందించారు. జస్వంత్ మృతిచెందగా భర్తనుకోల్పోయి సగం ఊపిరితో ఉన్న తల్లి కొడుకును కోల్పోయి పుట్టెడుదు:ఖంతో ఉండగా ఆమెను ఓదార్చిన పరమేశ్వరరెడ్డి తనవంతుగా ఆర్థికసాయమందించారు. ఆకుటుంబానికి అండగా ఉంటానని కూడా ఆయన భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మల్లవరపు జయేంద్రప్రసాద్‌రెడ్డి, సోమవరపు యానాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఆర్థికసాయమందించిన పసరమేశ్వరరెడ్డికి మీతుడి కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## యువతరం సేవా సమితి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణంలో శ్రీకాళహస్తి పురపాలక సంఘం పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా ఆద్వర్యంలో నిర్వహిస్తున్న పట్టణ నిరాశ్రయుల వసతి గృహంలో రక్త దాన శిబిరం నిర్వించడం జరిగింది. గత 11 సంవత్స రాలు నుండి అత్యంత సేవా భావంతో సేవలు అందిస్తున్న సేవా సంస్థ యువతరం సేవా సమితి, పట్టణంలో నిరాశ్రయులకు ఆశ్రయముతో పాటు భోజన వసతి కల్పిస్తున్నారు. వీరు చేస్తున్నటువంటి సేవలలో స్వామి వివేకానంద జన్మ దినోత్సవం యూత్ డే పురస్కరించుకొని యూత్ డే సందర్భంగా ప్రతి సం.ము రక్త దాన శిబిరములు ఏర్పాటు చేసి అత్యవసర సమయాలలో ఆదుకోవడమే కాక రక్త దానము మరొకరికి ప్రాణ దానము అనే సూక్తి పట్ల అవగాహన కల్పిస్తున్నారు. రక్త దానం శిబిరములో 50 మంది యువకులు పైగా దాతలు ముందుకొచ్చారు. రక్త దానం చేయడంతో పాటు యువతరం సేవా సమితి వారు చేస్తున్న ఈ రక్త దానము వల్ల ఎంతో అవగాహన కల్పిస్తున్నందులకు అభినందించి, దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. పట్టణ ప్రముఖులు. యువతరం సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు, ఈ రక్త దాన శిబిరంలో ఏన్.టి.ఆర్ ట్రస్ట్ ద్వారా వైద్యులు పాల్గొనడం జరిగింది.

## పూర్వ విద్యార్థుల కలయిక



పెనుమూరు, మేజర్‌న్యూస్: పెనుమూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆవరణలో 2005-2007వ సంవత్సరంలో ఇంటర్మీడియట్ చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం కళాశాలలో కలుసుకున్నారు. దాదాపు 20ఏళ్ల తర్వాత అందరూ కలుసుకోవడంతో ఒకరి క్షేమాలు మరొకరు తెలుసుకున్నారు. అనంతరం వారికి విద్యాబోధన చేసిన గురువులు నరసింహులు, దామోదర్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డిలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆనంద్, రంగస్వామి, ఏకాంబరం ఉదయ్, వెంకటేష్, రోహిత్, స్వాతి, జ్యోతి, శాంతి, హేమలత, యువరాజ్, మునస్వామి,మహేష్, అమర్, భాను, లతతో పాటు ఇతర విద్యార్థులు పాల్గొన్నారు.

## రేపు..జూపార్క్ లో సందర్శకులకు అనుమతి

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** రేపటి రోజు మంగళవారం స్థానిక శ్రీ వెంకటేశ్వర జంతు ప్రదర్శనశాల నందు సందర్శకులను అనుమతిస్తామని జూపార్క్ క్యూరేటర్ సి.సెల్వం ఆదివారం ఓ ప్రకటనలో తెలియజేశారు.వాస్తవానికి ప్రతి మంగళవారం జూ పార్కు సెలవు దినమని, అయితే సంక్రాంతి పండుగను పురస్కరించుకుని 14వ తేదీ మంగళవారం సందర్శకులు తమ తమ కుటుంబ సభ్యులు అలాగే పిల్లలతో ఆహ్లాదంగా గడపడానికి జూ పార్కుకు వస్తారు.కావున వారికి ఈ వెసులుబాటు కల్పించామన్నారు. అయితే 16వ తేదీ గురువారం జూ పార్కుకు సెలవు ప్రకటిస్తున్నట్లు క్యూరేటర్ సెల్వం వెల్లడించారు.ఈ విషయాన్ని సందర్శకులు గమనించాలని కోరారు.

## నూతన వదువరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే పెద్దిరెడ్డి, ఎంపీ మిధున్ రెడ్డి



రొంపిచెర్ల, మేజర్ న్యూస్: నాగిరెడ్డి కళ్యాణమండపంలో నూతన వధువరులను పుంగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిధున్ రెడ్డి ఆశీర్వదించారు. ఆదివారం రొంపిచెర్ల వైయస్సార్సీపి మైనారిటీ నాయకులు ఎం అహ్మద్ అలీ బేక్ కుమార్తె వివాహ వేడుకలకు ఎమ్మెల్యే, ఎంపీ ఇద్దరు హాజరయ్యారు.నూతన వధువరులు మొగల్ నగ్మా సుల్తానా బేగం, షేక్. మమ్మద్ ఉమర్ హసన్‌లను ఆశీర్వదించి పిల్ల పాపలతో సంతోషంగా ఉండాలని దీవించారు. అనంతరం వైఎస్ఆర్సిపి కార్యకర్తలను పేరు పేరునా పలకరించి ఎలా ఉన్నారు అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు చెంచురెడ్డి, ఎల్ మహబూబ్ బాషా, ఎం నిజాంఆలీ బేక్, ఇంతియాజ్ ఖాన్, అల్లాబక్షు, బుడ్డన్ సాహెబ్, జాకీర్ హుస్సేన్, హిమాయతుల్లా బేక్, కరంతుల్లా బేక్, పీలేరు సర్పంచ్ అబీబ్ భాషా తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థులు అపూర్వ కలయిక



**పలమనేరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని గుడియాత్తం రోడ్డు నందు రూరల్ మండలంలోని కోలమాసన పల్లె హై స్కూల్ నందు చదువుకున్న 1989 బ్యాచ్ విద్యార్థులు ఆదివారం హెూటల్ నందు అందరూ కలవడం జరిగింది. ఏప్రిల్ నందు తమకు పాఠాలు నేర్పిన గురువులు అందరిని కలసి పూర్వ విద్యార్థుల కలయిక ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అందుకు అందరూ చర్చించుకుని ఒక నిర్ణయానికి రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుబ్రహ్మణ్యం రెడ్డి, బాలసుబ్రమణ్యం, చెన్నకేశవులు,దేవేంద్ర, శ్రీనివాసులు, రామకృష్ణ, సునీల్,నాగభూషణం రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, ఇక్బాల్, రాధాకృష్ణ, మునిరత్నం, శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి



**పలమనేరు, మేజర్‌న్యూస్:** స్వామి వివేకానంద 162 వ జయంతిని పురస్కరించుకుని చెన్నై బెంగళూరు జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న శ్రీకృష్ణదేవరాయల విగ్రహం వద్ద ఆదివారం స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమా లలు వేసి నివాళులర్పించారు. నేటితరం యువత ఆయన ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పుష్పాల వెంకటేశ్వర్లు, కోటి, తాతయ్య, శివకుమార్, సుదర్శన్ బాలాజీ, లక్ష్మీపతి, ఆంజనేయులు, రమణ పాల్గొన్నారు.

# యువతకు స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద

**– నెహ్రూ యువ కేంద్ర సమన్వయకర్త ప్రదీప్ కుమార్**



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** యావత్ ప్రపంచ యువతకు స్వామి వివేకానంద స్ఫూర్తి ప్రదాతగా నిలిచారని చిత్తూరు జిల్లా నెహ్రూ యువ కేంద్రం సమన్వయకర్త ప్రదీప్ కుమార్ అన్నారు. ఆదివారం స్వామి వివేకానంద 163 వ జయంతి, జాతీయ యువజన దినోత్సవం జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నేటి యువతకు ఎనలేని స్ఫూర్తినిచ్చి సన్మార్గం వైపు నడిపించడానికి స్వామి వివేకానందుని సూక్తులు సందేశాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. నేటి యువత ఉజ్వల భవిష్యత్తుకు, హైందవ ధర్మ వ్యాప్తికి, భారతీయ సనాతన ధర్మ విశిష్టతకు భారతీయ సంస్కృతి సాంప్రదాయాల ఔన్నత్యాన్ని దశ దిశల వ్యాప్తి చేయడానికి ఎనలేని సేవ చేసిన మహనీయుడు స్వామి వివేకానందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు జగదీశ్వర్ నాయుడు మాట్లాడుతూ వివేకానందుని మాటలు ఉపన్యాసాలు దివ్య సందేశాలు యావత్ ప్రపంచానికి, మానవాళికి మార్గదర్శకమని తెలియజేశారు. నెహ్రూ యువ కేంద్ర జాతీయ సేవా కార్యకర్తల ఎంపిక కమిటీ సభ్యులు చిట్టిబాబు నాయుడు మాట్లాడుతూ వివేకానందుడు ఇచ్చిన స్ఫూర్తితో నేటి యువత ఉజ్వల భవిష్యత్తును అందిపుచ్చుకోవాలని సంఘ సేవను దేశభక్తిని పెంచుకోవాలని ఆకాంక్షించారు. జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి అట్లూరు శ్రీనివాసులు మాట్లాడుతూ జాతీయ యువజన దినోత్సవం స్వామి వివేకానంద జయంతుత్సవం జిల్లాలో ఘనంగా నిర్వహించడం అభినందన నియమని నేటి యువత జాతి నిర్మాణానికి, దేశ సంరక్షణకు భరతమాత కీర్తిని పెంచడానికి నడుం బిగించాలని ఆకాంక్షించారు . ఈ సందర్భంగా స్వామి వివేకానంద నిలువెత్తు విగ్రహానికి పుష్పమాలలు వేసి, పుష్పాభిషేకం చేసి ఘనంగా నీరాజనాలు అర్పించారు. అనంతరం ప్రధానమంత్రి జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ఇచ్చిన సందేశాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమంలో సెట్విన్ అధికారులు నాయక్, హరినాథ్, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ కార్యదర్శి శరత్, మునస్వామి నెహ్రూ యువ కేంద్రం గణాంకాధికారి బాబురెడ్డి ,ప్రముఖ కవి పసపల హరికృష్ణా రెడ్డి ,నెహ్రూ యువకేంద్ర జాతీయ సేవా పథక స్వచ్ఛంద సేవకులు, యువజన సంఘాల ప్రతినిధులు, గ్రామీణ యువతి యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


## జూదాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

**పెద్దపంజాణి, మేజర్ న్యూస్:** పలమనేరు నియోజకవర్గం,గంగవరం మండలంలో సంక్రాంతి పండగను పురస్కరించుకొని, గ్రామాలలో, గ్రామ శివారు ప్రాంతాల్లో కోడి పందాలు, పేకాట వంటి జూదాలు నిర్వహించడం పూర్తిగా నిషేధమని, ఎవరైనా ఈ నిషేదాన్ని ఉల్లంఘించినా, ప్రోత్సహించినా లేదా సాంప్రదాయ క్రీడల పేరుతో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవని గంగవరం యుపిఎస్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ప్రసాద్ స్పష్టం చేశారు.సంక్రాంతి పండగ సాంప్రదాయాలకు ప్రతీక అని, కుటుంబ సభ్యులతో ఆనందోత్సాహాలతో, సాంప్రదాయ క్రీడలకు ప్రాధాన్యత ఇస్తూ జరుపుకోవాలన్నారు. కోడి పందేలు, పేకాట లాంటి జూద కార్యక్రమాలు మన సంస్కృతి, సమాజాన్ని దెబ్బతీస్తాయని ఎన్నో కుటుంబాలను, జీవితాలను నాశనం చేస్తాయన్నారు.యువత అసాంఘిక చర్యలకు దూరంగా ఉండాలని పేర్కొన్నారు.జూదాలు యువతను ఒడిదుడుకులకు గురిచేస్తాయని, జూదాలకు బానిసలై కోర్టు కేసుల్లో ఇరుక్కొని భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని చెప్పారు. ఉద్యోగాల కోసం, పాస్ పోర్టు కోసం దరఖాస్తు చేసే సమయంలో కేసులు అడ్డంకిగా మారతాయని,యువత జీవితాలు అధోగతికి వెళ్లే ప్రమాదం ఉందిని యువత మేలుకోవాలన్నారు. అసాంఘిక చర్యలను పూర్తిగా నివారించేందుకు పోలీసులు జిల్లా వ్యాప్తంగా గట్టి చర్యలు చేపడుతున్నారని, ఎక్కడైనా కోడి పందేలు, జూదం, ఇతర అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే 100 లేదా 112కు సమాచారం ఇవ్వవచ్చుని, లేదా పోలీసు వాట్సాప్ నంబర్ 9440796735కు సమాచారాన్ని పంపించవచ్చున్నారు.సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని, ప్రజల సహకారం మాత్రమే శాంతియుతమైన సమాజ నిర్మాణానికి పునాదని గంగవరం యుపిఎస్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ తెలిపారు.

# తడ మండల వైఎస్సార్ సీపీ రథసారథిగా కెలివి ఆర్ముగం

**– 2001లో సర్పంచిగా ఎన్నికై రాజకీయ ప్రస్థాపన ప్రారంభం**

**– మాజీ మంత్రి, జిల్లా అధ్యక్షుడు కాకాని, మాజీ ఎమ్మెల్యే కిలివేటి అధ్యక్షతన రెండవసారి పార్టీ అధ్యక్ష బాధ్యతలు అప్పగింత**



**తడ, మేజర్ న్యూస్:** తడ మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా కెలివి ఆర్ముగంను రెండవసారి పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య సారధ్యంలో జిల్లా అధ్యక్షుడు కాకాని గోవర్ధన్ రెడ్డి అధ్యక్షతన రెండవసారి పార్టీ అధ్యక్షుడుగా బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. తడ మండలం లో సౌమ్యుడు, అవినీతి ఎరగని నాయకుడు ప్రజలలో మంచి నమ్మకం ,పట్టున్న నాయకుడు సంజీవన్న నమ్మిన బంటుగా కెలివి ఆర్ముగం 2001 నుండి రాజకీయాల్లోకి ప్రవేశించి మొట్టమొదటిసారిగా సర్పంచ్ గా ఎన్నికై తర్వాత 2006లో జడ్పిటిసిగా ఎన్నికయ్యారు. అప్పటినుండి తిరుగులేని నాయకుడిగా ప్రజల మండల పొందుతూ ప్రజా సేవకుడు అయ్యారు అనంతరం ఉమ్మడి నెల్లూరు జిల్లా లో జిల్లా మత్స్యకార శాఖ అధ్యక్షులుగా కూడా పనిచేశారు. దీంతో ఆయనకు మంచి గుర్తింపు పొందారు అనంతరం వైఎస్ఆర్సిపి పార్టీ ప్రారంభం నుండి సంజీవ్‌కు తోడుగా ఉంటూ పార్టీని మంచి మెజారిటీతో అధికారంలోకి తీసుకువచ్చారు. అనంతరం రెండోసారి మళ్లీ ఎమ్మెల్యేగా సంజీవన్న గెలవడంతో ఆయనకు మండల అధ్యక్ష పదవిని అప్పగించారు. అప్పటినుండి మండలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. పంచాయతీ ఎన్నికల్లో తడ నుండి వైకాపా తరఫున సర్పంచిగా పోటీ చేయగా అత్యధిక మెజారిటీతో గెలుపొంది సర్పంచి పద విని చేజిక్కించుకున్నారు. మండలంలో అవినీతికి చోటు లేకుండా ప్రజలకు అందుబాటులో ఉంటూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రభుత్వ పథకాలలో ప్రజలకు చేరవేస్తూ మండల నాయకు లందరినీ ఒక తాటిపై నిలబెట్టి ముందుకు దూసుకుపోతూ వచ్చారు. పట్టణంలో సర్పంచ్ అయిన ప్పటి నుండి ఆయన సొంత నిధులతో అనేక కార్యక్రమాలు చేపట్టి ప్రజల మన్నలను పొందారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు చేస్తున్న సర్పంచ్ నీ మాజీ ఎమ్మెల్యే, జిల్లా ఇన్చార్జి ఇరువురు అధిష్టానం దృష్టికి తీసుకుపోవడంతో అధిష్టానం ఆయనకు మరోసారి మండల అధ్యక్ష పదవి ని కట్టబెట్టారు. దీంతో కెలివి ఆర్ముగం రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# కోడి పందాలు, జూదాల పై పోలీసుల ప్రత్యేక నిఘా : సిఐ హనుమంతప్ప

**కార్వేటి నగరం మేజర్‌న్యూస్:** సంక్రాంతి సందర్భంగా పోలీసులు బందోబస్తులో ఉంటారులే అని అనుకుంటే కర్మ కాలినట్టే వేట మొదలుపెట్టిన పోలీసులు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సంక్రాంతి సందర్భంగా కోడిపందాలు, పేకాట, ఇతర జూదాలు ఆడే వారిపై ప్రత్యేకంగానిఘా పెట్టడం జరిగిందని తెలిపిన కార్వేటి నగర్ సిఐ హనుమంతప్ప, ఎస్సై రాజ కుమార్ అదేవిధంగా కుటుంబ సమేతంగా భక్తిశ్రద్ధలతో సంతోషంతో చేసుకునే సంక్రాంతి పెద్ద పండుగ ప్రతి ఒక్కరూ ఆనందంగా జరుపుకోవాలని, పోలీసు శాఖ ఉద్దేశమని, అలాకాకుండా జూదగాళ్లు, వ్యసనపరులు సంతోషకరమైన సంక్రాంతి పండుగ సందర్భంగా కోడిపందాలు జూదాలు ఆడి కుటుంబాలలో బాధనింపవద్దని అలా చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు కచ్చితంగా తీసుకుంటామని, అదేవిధంగా ముఖ్యంగా విద్యార్థులకు పిల్లలకు యువతకు ప్రత్యేక విజ్ఞప్తి చేస్తూ సంక్రాంతి సెలవుల్లో సరదాల కోసం ఆహ్లాదం కోసం చెరువులు నిండిన వాగులు వంకల్లో ముఖ్యంగా బావుల్లోకి ఈతకు వెళ్లి ప్రమాదాలకు గురి కాకూడదని పలు జాగ్రత్తలు పాటించాలని అదేవిధంగా తల్లిదండ్రులు కూడా తమ పిల్లలపై నిగా పెట్టాలని తెలిపారు. ఏది ఏమైనా సంక్రాంతి వస్తే కోడి పందాల గాళ్లు ఏ స్థాయిలో రెచ్చిపోతున్నారో నియోజకవర్గంలో రికార్డులు పరిశీలిస్తే అధికారికంగా తెలుస్తుంది.

# గ్రామాలలో రోడ్లన్నీ.. సీసీ రోడ్లుగా మారుస్తాం

- అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇల్లు నిర్మించి ఇస్తాం..
- సీసీ రోడ్ల శంకుస్థాపనలో ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి రూరల్ మండలం తుమ్మలపెంట అన్నగారి పాలెం పంచాయితీల్లో పలు సీసీ రోడ్లకు ఆదివారం కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని శంకు స్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి గ్రామంలో ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి విచ్చేసిన ఆయనకు ప్రతి గ్రామంలో దారి పొడవున జన నీరాజనాలు పలికారు. కొత్త సత్రం హరిజనవాడ లో 10లక్షలు, చిన్న రావులపాలెంలో 20లక్షలు, తుమ్మలపెంట పల్లెపాలెంలో 67.40లక్షలు, తుమ్మలపెంట బి.కెనాల్ నుండి బీచ్ రిసార్ట్స్ వరకు 55, లక్షలు తుమ్మలపెంట పట్టపాలెంలో 42.60లక్షలు నడింపల్లిలో 12.40లక్షలు పొట్టూరులో 25లక్షలు వెంకటేశ్వర పురంలో 90లక్షలకు సంబంధించిన సీసీ రోడ్లకు శంకు స్థాపన చేశారు. ప్రతి చోట ప్రజల నుండి తమ సమస్యలను అర్జీ రూపంలో స్వీకరించారు. సమ స్యలను పరిష్కరిస్తామని వారికి హామీ ఇచ్చారు. వెంకటేశ్వరపురంలో భోగి మంటలు వేసి భోగి శుభాకాంక్షలు ఆయన తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ల మేరకు తుమ్మలపెంట రోడ్డు పనులు ప్రారం భించడం జరిగిందని, అలాగే త్వరలోనే ప్రారం భోత్సవం చేయడం జరుగుతుందని తెలిపారు. తుమ్మలపండి గ్రామాన్ని దత్తత తీసుకుంటానని ఇకపై గ్రామ బాధ్యత నాదని తెలిపారు. గత వైసిపి ఐదేళ్ల పాలనలో అధ్వానంగా రోడ్లు ఉన్నా యని విమర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధి సంక్షేమ రెండు కళ్ళుగా రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నారని తెలిపారు. గ్రామాల్లో ప్రతి ఇంటికి కుళాయి ద్వారా నీరు అందించే కార్యక్రమం చేపట్టబోతు న్నామని తెలిపారు. ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇల్లు నిర్మించి ఇస్తామని తెలిపారు. జువ్వలదిన్నె షిప్పిం గ్ ఆర్బర్ మత్స్యకారులకు వరమని తెలిపారు. ప్రభుత్వం సబ్సిడీపై ఇచ్చే బోట్లకు మత్స్యకారులు దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి కావలి రోడ్ల మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకట్రావు నాయుడు రాంప్రసాద్, పాలడుగు రంగారావు, బొట్లగుంట శ్రీహరి నాయుడు, తాసిల్దార్ శ్రావణ్ కుమార్, ఎంపీడీవో శ్రీదేవి, ఏపీ పెంచలమ్మ, పంచాయతీరాజ్ ఈఈ వేణుగోపాల్, డీఈ వెంకటేశ్వర్లు, ఏఈ సుబ్రహ్మణ్యం రూరల్ సీఐ రాజేశ్వరరావు, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీని కలిసిన ఉపాధ్యాయ సంఘ నాయకులు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రాంజీ నగర్ ఆఫీసులో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డితో వైఎస్ఆర్‌టిఏ రాష్ట్ర అధ్యక్షులు జాలిరెడ్డి ఆధ్వర్యంలో ప్రకాశం, నెల్లూరు, చిత్తూ రు జిల్లాల వైఎస్ఆర్‌టిఏ నేతలు, ఉపాధ్యాయు లు భారీ సంఖ్యలో ఆదివారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్‌టిఏ నూతన సంవత్సర క్యాలెండర్, డైరీలను ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్ర శేఖరరెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని ప్రత్యే కంగా సత్కరించి వైఎస్ఆర్‌టిఏ డైరీలకు 1లక్ష రూపాయలు విరాళంగా అందజేసినందుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. అనం తరం ఉపాధ్యాయుల సమస్యలు, వైఎస్ఆర్టిఏ బలోపేతంపై చంద్రశేఖర్ రెడ్డితో వారు చర్చించారు. కార్యక్రమంలో ప్రకాశం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మట్టిగుంట మహేశ్వర రావు, రమణారెడ్డి, నెల్లూరు జిల్లా నుంచి వైఎస్ఆర్టిఏ నేతలు శివ శంకర్ రెడ్డి, రఘునాథ రెడ్డి, సుబ్బారెడ్డి, యానాదిరెడ్డి, సురేంద్ర, చిత్తూరు జిల్లా నుంచి గోవిందస్వామి, వైఎస్ఆర్టిఏ సంఘ ఉపాధ్యాయులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో వివేకానంద జయంతి వేడుకలు



**కావలి, మేజర్‌న్యూస్ :** వివేకానంద జయంతి సందర్భంగా ఆదివారం బీజేపీ నాయకులు అమర సుబ్బారావు ఆధ్వర్యంలో ఆర్టీసీ కూడలి నందుగల స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అమర మాట్లాడుతూ.. యువతకు స్ఫూర్తి ప్రదాత భారతదేశ ప్రతిష్టను విశ్వవ్యాప్తం చేసిన చైతన్య మూర్తి స్వామి వివేకానంద అని ప్రపంచానికి భారతదేశ ఔన్నత్యాన్ని, హైందవ విధానాన్ని చాటిచెప్పిన మహనీయుడు అని తెలిపారు. స్వామి వివేకానంద 1863 వ సంవత్సరంలో సంవత్సరం జనవరి 12వ తేదీన కోల్‌కత్తాలో జన్మించారు. ఈ దేశ యువతపై పూర్తి విశ్వాసం కలిగి ఉన్న మహనీయుడు యువత తమ కృషి అంకితభావం ఆధ్యాత్మికత బలం ద్వారా భారత దేశ విధిని మార్చగలరని ఆయన దూరంగా విశ్వసించారు. స్వామి వివేకానంద ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసుకొని ముందుకు నడవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు మంద కిరణ్, జిల్లా టెలికం అడ్వైజర్ కమిటీ సభ్యులు బ్రహ్మానందం ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, వింత రంగారెడ్డి, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

సూర్య నేటి దినపత్రిక



**విలేకర్లు కావలెను**

తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

**కావలసిన సెంటర్లు**

నెల్లూరు జిల్లాలోని బుచ్చిరెడ్డిపాళెం, సంగం, కొడవలూరు, వెంకటాచలం,మనుబోలు, అల్లూరు, దగదర్తి, వింజమూరు దుత్తలూరు. నెల్లూరు పట్టణంలో దర్గామిట్ట, స్టోన్‌హౌస్‌పేట, వేదాయపాళెం, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను.

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

**నేటి దినపత్రిక సూర్య కార్యాలయం**
మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సిఐడి ఆఫీసు ఎదురుగా, కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు

**9000118811, 9963827227**

## నేడు జరిగే గ్రీవెన్ రద్దు : అదనపు కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** ప్రతి సోమవారం నగరపాలక సంస్థ కార్యాల యంలో నిర్వహించు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని భోగి పండుగ సందర్భంగా రద్దు చేస్తున్నట్లు నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ వై.వో. నందన్ ఒక ప్రకటనలో తెలియజేశారు. అదే విధంగా నెల్లూరు పుర ప్రజలకు భోగి శుభా కాంక్షలు తెలిపారు.

## దండు ఆధ్వర్యంలో టీడీపీ సభ్యత్వ నమోదు



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** సర్వేపల్లి నియోజకవర్గ తెలుగు యువత కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి, పిడతా పోలూరు గ్రామపంచాయతీ బీసీ సీనియర్ నాయకులు దండు శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఆదివారం ఆ పంచాయతీ పరిధిలోని దుత్తపాడు గ్రామంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు ప్రక్రియ కార్యక్రమాన్ని పార్టీ నిర్వహించింది. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి సభ్యత్వాన్ని ఇప్పించారు. పార్టీ కార్యకర్తలతోపాటు గ్రామస్తులు స్వచ్ఛందంగా సభ్యత్వం స్వీకరించారు. సభ్యత్వం తీసుకుంటే కలిగే ప్రయోజనాలు గురించి తెలియజేశారు. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ఉన్నవారందరికీ పార్టీ అండగా ఉంటుందని అన్ని విధాల ప్రయోజనాలు చేకూరుతాయన్న విషయాన్ని టిడిపి నాయకులు దండు తెలియపరిచారు. 133వ బూత్ నందు ఈ కార్యక్రమం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడారు. సభ్యత్వం చేసుకున్న వారికి విద్య వైద్య రంగాల్లో కూడా ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు శివకృష్ణ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.